**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు


# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక


**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 12-07-2025 | సంపుటి : 11 | సంచిక : 163 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# అత్యధిక జనాభా మనకో అసెట్

**మానవ వనరులను వినియోగించుకోవాలి**

**జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**



అమరావతి,జూలై11: జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు

# జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు..

# మామిడికాయలు పగలాల్సిందే: మంత్రి పయ్యావుల




అనంతపురం, జులై 11: లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ ( అన్నారు. ఈరోజు (శుక్రవారం) జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. లిక్కర్ స్కామ్‌కు ఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం నివ్వరు పోయే విధంగా ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు.బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడికాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్‌ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టుబడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.కాగా.. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

# కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

**విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు**

**ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం**



అమరావతి,జూలై11 కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందిం చారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ- నియవింంచి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినంలతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ-.. చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు- విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు..

# బీహార్‌లో ఓట్ల చోరీకి కుట్ర..

# ఈసీపై రాహుల్ విమర్శలు

భువనేశ్వర్: అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ) మరోసారి విమర్శలు గుప్పించారు. బీహార్‌లో 'ఎన్నికల చోరీ' కి ఈసీ కుట్ర పన్నుతోందని అన్నారు. భువనేశ్వర్‌లో శుక్రవారంనాడు



జరిగిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడుతూ, బీజేపీ వింగ్‌గా ఈసీఐ పని చేస్తోందని అన్నారు. మహారాష్ట్రలో చేసినట్టే బీహార్‌లోనూ ఎన్నికల చోరీకి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.'రాజ్యాంగంపై బీజేపీ దాడి చేస్తోంది. నిన్న నేను బీహార్‌లో ఉన్నాను. మహారాష్ట్రలో ఏవిధంగా అయితే ఎన్నికల చోరీ జరిగిందో బీహార్‌లోనూ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికల చోరీకి ఈసీ కొత్త కుట్ర చేస్తోంది. ఈసీ ఏ పని చేయాలో అది చేయకుండా బీజేపీ వింగ్ తరహాలో పనిచేస్తోంది' అని రాహుల్ విమర్శించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి కూటమికి జరిగిన నష్టంపై మాట్లాడుతూ, కొత్తగా కోటి మంది ఓటర్లను అప్పుడు చేర్చారని అన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కొత్తగా కోటి ఓటర్లు వచ్చి చేరారని, వీళ్లంతా ఎవరో ఎక్కడి నుంచి వచ్చారో ఎవ్వరికీ తెలియదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా, వీడియోగ్రఫీ తమకు ఇవ్వాల్సిందిగా ఎన్నోసార్లు ఈసీని కోరినా నిరాకరించిందని చెప్పారు.

# సోషల్ మీడియా పోస్టులపై కన్ను

**తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు**

**గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు**

**హోంమంత్రి అనిత హెచ్చరిక**

అనకాపల్లి,జులై 11: సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా



సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విశాఖలో తలసేమియా రన్

విశాఖపట్నం, జులై 11: తలసేమియా వ్యాధిపై అవగాహనతో పాటు వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు విశాఖపట్నంలో రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ వెల్లడించింది. జులై 19వ తేదీన విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రాజేంద్ర కుమార్ వెల్లడించారు. శుక్రవారం విశాఖపట్నంలో రాజేంద్రకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుకు వెళ్తుందన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అందులోభాగంగానే తలసేమియాపై అవగాహన కల్పించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖ వేదికగా ఈ రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియాపై ఉద్యమం చేయాలని ఎన్టీఆర్ ట్రస్టు నడుం బిగించిందన్నారు. ఈ తలసేమియా రన్‌లో ప్రముఖ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.ఈ రన్ అనంతరం ప్రముఖ గాయని సమీరా భరద్వాజ్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ రన్‌లో ఐదు వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. త్వరలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో తలసేమియా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. తలసేమియాతో అనేక మంది పిల్లలు బాధపడుతున్నారని గుర్తు చేశారు. జన్యుపరమైన లోపం వలన తలసేమియా వ్యాధి వస్తుందని వివరించారు.

# టీచర్లకు రేవంత్ ఫేస్ చెక్...

కరీంనగర్, జూలై 11, ప్రభుత్వ ఉద్యోగం అంటేనే ఆడుతూ పాడుతూ చేస్తారు.. సక్రమంగా విధులు నిర్వహించను అన్న అపవాదు ఉంది. ఇక ప్రభుత్వ ఉపాధ్యాయులు అయితే బోధనకన్నా.. తమ వ్యక్తిగత పనులకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతంప దృష్టిపెట్టిన తెలంగాణ సీఎం సంస్కరణలు మొదలు పెట్టారు. టీచర్లతోనే ప్రక్షాళన షురూ చేశారు.తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల హాజరును ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా ట్రాక్ చేయాలనే ప్రతిపాదనను క్యాబినెట్ ముందు ఉంచింది. పెద్దపల్లి జిల్లాలో ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించే అవకాశం ఉంది. దీంతో టీచర్లు 'స్కూల్‌కు సమయానికి రాకపోతే ఫేస్ స్కాన్ చెబుతుంది!'పెద్దపల్లి జిల్లాలో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం సత్ఫలితాలనిచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. టీచర్లు సమయపాలన పాటించడం, బోధనలో క్రమశిక్షణ పెరగడం వంటి ప్రయోజనాలు కనిపించాయి. 'ఇప్పుడు టీచర్లు స్కూల్‌కి లేట్ కాకుండా, ఫేస్ స్కానర్ ఏర్పాటు చేశారు. టీచర్లు కూడా సమయానికి వచ్చేలా చేయాలని రేవంత్ సర్కార్ ఫేషియల్ రికగ్నిషన్ ఆలోచన చేస్తోంది. ఈ విధానంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుందని విద్యాశాఖ ఆశిస్తోంది. టీచర్లు క్రమం తప్పకుండా హాజరవుతూ, నాణ్యమైన బోధన అందిస్తే, ప్రభుత్వ బడులు ప్రైవేట్ స్కూళ్లకు పోటీగా నిలుస్తాయి.ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయడానికి ఖర్చు, సాంకేతిక సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం, టీచర్ల నుంచి వ్యతిరేకత వంటి సవాళ్లు ఉన్నాయి. 'స్కూల్‌లో టీచర్ ఫేస్ స్కాన్ చేస్తే, విద్యార్థుల ఫ్యూచర్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతుందా?' అని తల్లిదండ్రులు భావిస్తున్నారు. టీచర్ల గోప్యత, డేటా సెక్యూరిటీపై కూడా ఆందోళనలు ఉన్నాయి. ఈ సవాళ్లను అధిగమించకపోతే ఈ టెక్ ప్రయోగం ఫ్లాప్ సినిమాగా మారే ప్రమాదం ఉంది.

# స్టూడెంట్స్ కు ఆర్యజనని ఆఫర్

హైదరాబాద్, జూలై 11,దువుకున్న యువతకు నిజంగా ఇది గుడ్‌న్యూస్. హైదరాబాద్ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలోని స్వచ్ఛంద సంస్థ 'ఆర్యజనని', యువత కోసం 'నాలెడ్జ్ ఈజ్ స్ట్రెంత్' పేరుతో ఒక జాతీయ స్థాయి ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ టెస్ట్‌ను నిర్వహిస్తోంది. ఇది యువతకు తమ విజ్ఞానాన్ని పరీక్షించుకోవడానికి, ఆర్థికంగా లబ్ధి పొందడానికి ఒక గొప్ప అవకాశం. ఈ టెస్టులో పాసైన వారికి రూ. 50 వేల వరకు నగదు ప్రోత్సాహకం అందించనున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న అభ్యర్థులకు ఈ మొత్తం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

పరీక్ష వివరాలు:18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ యువకులు ఈ పరీక్షకు అర్హులు.

మొదటి 150 స్థానాల్లో నిలిచిన వారికి రూ. 10,000 నుంచి రూ. 50,000 వరకు నగదు ప్రోత్సాహకం అందించబడుతుంది.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఇది పూర్తిగా ఉచితం.

పరీక్ష విధానం:

పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది.

ఆగస్టు 3న సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు పరీక్ష ఉంటుంది.

ఈ జూలై 20న మాక్ టెస్ట్ నిర్వహించబడుతుంది.

ఇది అభ్యర్థులకు పరీక్షా విధానంపై అవగాహన కల్పిస్తుంది.

మొత్తం 100 ప్రశ్నలు అడుగుతారు.

ఈ పరీక్షలో నెగిటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి నాలుగు తప్పు సమాధానాలకు ఒక మార్కు తొలగించబడుతుంది.

ప్రశ్నలు ప్రధానంగా స్వామి వివేకానంద బోధనల నుంచి ఉంటాయి. అభ్యర్థుల సౌలభ్యం కోసం ఈ-బుక్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

రిజిస్ట్రేషన్, ఈ-బుక్ డౌన్‌లోడ్ ఇతర సమాచారం కోసం అలాగే, 89778 63881 వాట్సాప్ నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.కాగా, హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠం శ్రీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద బోధనల స్ఫూర్తితో అనేక ఆధ్యాత్మిక, విద్యా, ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 'శివ జ్ఞానే జీవ సేవ - మానవ సేవయే మాధవ సేవ' అనే సూత్రాన్ని ఆచరణలో పెడుతూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది. విద్యా, మానవ అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, ధ్యాత్మిక కార్యక్రమాలు ఈ మఠం ద్వారా నిర్వహిస్తున్నారు.

# ఉజ్జయిని మహంకాళిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు

సికింద్రాబాద్,జూలై 11, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులు అమ్మవారికి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు ,మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత ,దేవాదాయ శాఖ కమిషనర్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జంట నగరాల్లో ఆషాఢ మాస బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గత నెల 26 న గోల్కొండ జగదాంబ

తొలి బోనాలు ప్రారంభమై జూలై 1 వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరిగింది. ఆదివారం 13 వ తేదీ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు జరుగుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లష్కర్ బోనం సమర్పిస్తారు. ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం అవసరం. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవి. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా. గవర్నర్ గారు సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి చరిత్రను పూజారులను అడిగి తెలుసుకున్నారు. 13 న బోనాలు ,14 భవిష్యవాణి రంగం కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ ప్రజల బాగు కోసం ఆషాఢ మాస బోనాలు వేడుకగా జరుపుకోవాలని అన్నారు.

# ఊపందుకున్న రియల్ ఎస్టేట్.. అంచనాలను మించిన ధరలు..

## చదరపు గజం రూ.13 వేలు

నల్గొండ, జూలై 11, నల్గొండలో హౌసింగ్ బోర్డు కాలనీ ప్లాట్ల వేలం ఊహించని రీతిలో జరిగింది. దేవరకొండ రహదారిలోని హెచ్ఐజీ, ఎంఐజీ ప్లాట్లకు భారీ డిమాండ్ వచ్చింది. 27 ప్లాట్లకు వేలం వేయగా 21 అమ్ముడుపోయాయి. దీని ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.8.97 కోట్ల ఆదాయం వచ్చింది. చదరపు గజానికి రూ.28,500 వరకు ధర పలికింది. నల్గొండలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతోందని ఈ వేలం ద్వారా తెలుస్తోంది.నల్గొండ – దేవరకొండ రహదారిపై ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలోని హెచ్ఐజీ మరియు ఎంఐజీ ప్లాట్లు మంగళవారం జరిగిన వేలం పాటలో ఊహించని రీతిలో హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. మొత్తం 27 ప్లాట్లకు నోటిఫికేషన్ జారీ చేయగా.. వాటిలో 21 ప్లాట్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు ఏకంగా రూ.8.97 కోట్లు ఆదాయం సమకూరింది. వేలంలో ప్రతి ప్లాటు దాని కనీస ధర కంటే అధిక ధరకే విక్రయించడం విశేషం. ఇది నల్గొండలో రియల్ ఎస్టేట్ రంగానికి పెరుగుతున్న డిమాండ్‌ను స్పష్టం చేస్తోంది.హెచ్ఐజీ ప్లాట్లకు చదరపు గజానికి రూ.15,000, ఎంఐజీ ప్లాట్లకు రూ.13,000 కనీస ధరగా నిర్దేశించినప్పటికీ.. కొన్ని ప్లాట్లు దాదాపు రెట్టింపు ధరలకు అమ్ముడయ్యాయి. హెచ్ఐజీ విభాగంలో అత్యధికంగా చదరపు గజానికి రూ.28,500 పలకగా, మరో రెండు హెచ్ఐజీ ప్లాట్లు రూ.25,500, రూ.24,000 ధరలకు విక్రయమయ్యాయి. ఎంఐజీ విభాగంలో 220 చదరపు గజాల ఒక ప్లాటు ఏకంగా రూ.23,500 ధరకు అమ్ముడుపోయింది. మొత్తం 4660 చదరపు గజాల విస్తీర్ణంలో జరిగిన ఈ విక్రయాల్లో సగటున చదరపు గజానికి రూ.19,069 ధర పలికింది.తెలంగాణలో నల్గొండతో పాటు పలు ఇతర ప్రాంతాల్లోనూ తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయి. ఈ కాలనీలు సాధారణంగా నగరాలు, పట్టణాల శివారు ప్రాంతాల్లో, లేదా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడతాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి.. కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, చందానగర్, మియాపూర్, కేపీహెచ్‌బీ కాలనీ వంటి ప్రాంతాల్లో అనేక హౌసింగ్ బోర్డు కాలనీలు విస్తరించి ఉన్నాయి. ఇవి దశాబ్దాలుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి కీలక కేంద్రాలుగా నిలిచాయి. రంగారెడ్డి జిల్లాలో.. శంషాబాద్, కోకాపేట, కొంపల్లి, గండిపేట వంటి ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి చెందుతున్న హౌసింగ్ ప్రాజెక్టులతో పాటు హౌసింగ్ బోర్డు కాలనీలు కూడా ఉన్నాయి.మెదక్ జిల్లాలో.. సంగారెడ్డి వంటి పట్టణాల్లో కూడా హౌసింగ్ బోర్డు ద్వారా అభివృద్ధి చేసిన గృహాలు ఉన్నాయి. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం ఈ జిల్లాల కేంద్రాలు మరియు వేగంగా వృద్ధి చెందుతున్న పట్టణాల్లో కూడా హౌసింగ్ బోర్డు కాలనీలు లేదా హౌసింగ్ బోర్డు లేఅవుట్లు ఉన్నాయి. ఇవి స్థానిక ప్రజలకు అందుబాటు ధరలలో గృహాలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయి.నల్గొండలో జరిగిన ఈ వేలంపాట.. తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా వృద్ధి చెందుతుందో.. ముఖ్యంగా ద్వితీయ శ్రేణి నగరాలు, జిల్లా కేంద్రాల్లో భూమికి, గృహాలకు డిమాండ్ ఎలా పెరుగుతుందో స్పష్టం చేస్తుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వంటివి ఈ వృద్ధికి కారణమవుతున్నాయి. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల సంకేతంగా చెప్పుకోవచ్చు.

# ఆ 8 కుటుంబాలకు దిక్కెవరు...

హైదరాబాద్, జూలై 11, సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో సిగాచీ పరిశ్రమలో సరిగ్గా పదిరోజుల క్రితం సంభవించిన భారీ పేలుడుతో 44మంది కార్మికుల ప్రాణాలు కొ?ల్పోయారు. ఇంకా 16 మంది వేరు వేరు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. పోయిన ప్రాణాలు తిరిగి తీసుకురాలేరు. కనీసం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించడంలోనూ సిగాచీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నేటికీ ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 8 మంది కార్మికుల మృతదేహాలు లభించలేదు. వారి ఆనవాళ్లు దొరకలేదు. కనీసం బూడిదైనా ఇవ్వండి మహా ప్రభో అంటూ పదిరోజులుగా ఫ్యాక్టరీ ముందు పడిగాపులు పడ్డ కుటుంబ సభ్యులు బరువెక్కిన గుండెలతో బోరున విలపిస్తున్నారు. చివరి చూపు చూడలేదు. అంతిమ సంస్కారలైనా చేస్తే, మా బిడ్డల ఆత్మశాంతిస్తుందని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, చూసి ఓపిక నశించి అలసిపోయారు. జస్టిన్, అఖిల్, వెంకటేష్, ఇర్ఫాన్ అన్సారీ, రాహుల్, శివాజీ, విజయ్, రవి ఇలా ఈ ఎనిమిది మంది సిగాచీ ప్రమాదం జరిగిన సమయంలో డ్యూటీలో ఉన్నారు. పేలుడు జరిగిన సమయంలో విధులు నిర్వహిస్తున్నట్లుగా కుటుంబ సభ్యులకు ఇచ్చిన సమాచారం ఆధారంగా స్పష్టమవుతోంది. అయితే పేలుడు తరువాత వీరి ఆచూకీ నేటికీ తెలియలేదు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యుల డిఎన్ ఏ లు పలుమార్లు సేకరించినా ఫలితంలేదు. ఆ ఎనిమిది మంది మృతదేహాలు గుర్తించడం మా వల్లకాదంటూ తాజాగా క్లారిటీ ఇచ్చిన అధికారులు, కుటుంబ సభ్యుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు 15లక్షలు ముట్టజెప్పి మీ ఇళ్లకు వెళ్లండంటూ తాత్కాలికంగా చేతులు దులుపుకున్నారు. తిరిగి మూడు నెలల తరువాత మేమే పిలుస్తామంటూ చెప్పి పంపించారు.ఈ మొత్తం వ్యవహారంపై ఆచూకీ దొరకని మృతుల కుటుంబ సభ్యుల వాదన మరోలా ఉంది. మృతదేహాల వెలికితీతలో మొదటి నుంచి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. సాధ్యమైనంత వేగంగా శిథిలాల తొలగింపు చేయాల్సి ఉండగా, నెమ్మదిగా తొలగింపు ప్రక్రియ జరగడంతో మృతదేహాల గుర్తింపు కష్టమవ్వడంతోపాటు, మాంసపు ముద్దలుగా విడిపోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది రోజులైనా ఆచూకీ లభించకపోవడంతో ఇప్పుడు మావల్ల కాదంటూ చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో మృతుల ఆచూకీ లభించలేదని సర్టిఫికేట్ ఇవ్వమని వారి కుటుంబ సభ్యులు అడిగినా పట్టించుకోవడంలేదు. మేము నిర్ధారించము, మూడు నెలల తరువాత రండి అప్పుడు చూద్దామంటూ తేల్చిచెప్పడం దిక్కుతోచని స్దితిలో ఆచూకీ దొరకని 8 మందికి చెందిన కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా వెనుదిరిగి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. సిగాచీ యాజమాన్యం ఘటనా స్దాలానికి చేరుకోలేదు. డబ్బుతో ఏదైనా సాధ్యమే అన్నట్లుగా యాజమాన్యం తీరు కనిపిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిహారం ప్రకటించాం. మృతదేహాల కోసం ఆలోచించాల్సిన పనేలేదు అన్నట్లుగా వ్యవహరించిందనే ఆరోపణలు వెల్లుతెత్తున్నాయి.ఐదు నెలల క్రితమే పెళ్లైన ఉప్పల్ కు చెందిన అఖిల్ ఫ్యాకర్టీలోకి వచ్చినట్లు భార్యకు మెసేజ్ పెట్టిన పదినిమిషాల్లోనే బ్లాస్ట్ జరిగింది. తండ్రికి ఏకైక ఆధారంగా ఉన్న జస్టిన్ ఇక తిరిగి రాడని తెలిసిన తండ్రి దిక్కుతోచని స్దితిలో బోరున విలపిస్తున్నాడు.

# ఢిల్లీలో విషాదం..

## తెల్లవారుజామున కుప్పకూలిన భవనం

న్యూఢిల్లీ: ఉత్తర ఢిల్లీలోని ఆజాద్ మార్కెట్ సమీపంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం



తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో బారా హిందూ రావు ప్రాంతంలోని పుల్ మిథాయ్‌లోని టోక్రి వాలన్‌లో ఉన్న ఓ భవనం కుప్ప కూలిపోయింది. ఈ ఘటనలో ఒకరు మరణించారు. కూలిపోయిన భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో మూడు దుకాణాలు.. మొదటి అంతస్తులో గోడౌన్లు ఉన్నాయి. పోలీసు నివేదికల ప్రకారం.. ఈ ఘటనకు సంబంధించిన ఫోన్ కాల్ అందుకున్న బారా హిందూ రావు పోలీసులు.. వెంటనే ఢిల్లీ అగ్నిమాపక దళం, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఔఆఖీఈ), సెంట్రలైజ్డ్ యాక్సిడెంట్ అండ్ ట్రామా సర్వీసెస్(అయా) అంబులెన్స్, ఢిల్లీ విపత్తు నిర్వహణ అథారిటీ(ఆఆఓం), క్రైమ్ బృందానికి వెంటనే సమాచారం అందించి.. సహాయక చర్యల కోసం సంఘటన స్థలానికి తరలించారు.రెస్క్యూ బృందాలు శిథిలాల నుండి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. మృతు చెందిన వ్యక్తిని 45 సంవత్సరాల మనోజ్ శర్మగా గుర్తించారు. అతను గత 30 సంవత్సరాలుగా భవనంలోని ఓ దుకాణంలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇ ఘటనలో మరేవరికీ గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. కూలిపోయిన సమయంలో భవనం ముందు ఆపి ఉంచిన ట్రక్కు పూర్తిగా ధ్వంసమైంది. అయితే, సమీపంలో జరుగుతున్న మెట్రో నిర్మాణ పనుల కారణంగా ఈ ఘటన జరిగి ఉ ండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఎరువు కోసం రైతుల తిప్పలు

## సహకార సంఘాల వద్ద పొద్దంతా పడిగాపులు

## మహబూబాబాద్ జిల్లాలో రోడ్డెక్కుతున్న అన్నదాతలు

## స్థానిక అధికారులకు కరువైన ముందుచూపు

హైదరాబాద్, సరిపడా ఎరువులు సరఫరా చేయడంలో మండల అధికారుల వైఫల్యంమహబూబాబాద్,అధికార యంత్రాంగం ముందస్తు చూపు కరువైన తరుణంలో రైతాంగం అవస్థలు పడుతున్నది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుల్లపెల్లి లోని రైతులు చెప్పులు క్యూ లైన్ లో పెట్టిన దుస్థితి. యూరియా కొరత అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతున్నారు. పంట అద ను దాటుతున్నదని, సరిపడా యూరియా సరఫరా చేయాలనే డిమాండ్తో ఆందోళనలకు దిగుతున్నారు.స్థానిక అధికారుల నిర్లక్ష్యం తో పాత రోజులు పునరావృతమవుతున్నాయి. ఎరువుల కోసం చెప్పులు వరుస లో పెట్టడం తో చర్చనీయంశం గా మారింది.ఇటీవల సాగుచేసిన మక్కజొన్న వంటి పంటలకు మందు వేసే సమయం ఆసన్నమైంది. యూరియా కోసం రైతులు సొసైటీల ఎదుట పడిగాపులు కాస్తున్నారు. చెప్పులు లైన్లో పెట్టి పొద్దంతా పనులు మానుకుని వేచి ఉంటున్నారు. అయినా వారికి ఒకటి, రెండు సంచులకు మించి దొరకడం లేదు. అరకొర సరఫరా రైతుల అవసరాలను తీర్చడం లేదు.సహకార శాఖ అధికారుల మాయాజాలానికి తోడు వ్యవసాయశాఖ నిర్లక్ష్యం అన్నదాతలకు శాపంగా మారింది. ఒకవైపు ఎరువుల కొరతను నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతుంటే, మరోవైపు అసలు కొరతే లేదని యంత్రాంగం చెబుతుండడం విడ్డూరంగా మారింది. .

# పెద్దపల్లి జిల్లాలో బిఆర్ఎస్ నాయకుడి అరెస్ట్ తో ఆందోళన...

## తమ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ నేతలను కోర్టులో దోషులుగా నిలబెడుతామని పుట్ట మధు హెచ్చరిక

పెద్దపల్లి జూలై 11, పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ అరెస్టు ఆందోళనకు గురిచేసింది. రామగిరి మండలం నాగేపల్లి లో ప్రేమ వివాహం చేసుకున్న జంటకు టిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ బాసటగా నిలిచారు. ప్రేమ వివాహం చేసుకున్న యువతి అదృశ్యమైనట్లు పేరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారించేందుకు పోలీసులు నాగేపల్లికి వెళ్లగా సత్యనారాయణ తో పాటు పలువురు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తమ విధులకు ఆటంకపరిచారని సత్యనారాయణ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో టిఆర్ఎస్ కార్యకర్తలు రామగిరి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. స్వల్ప ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు సత్యనారాయణ ను గోదావరిఖనికి తరలించి ఈ రోజు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నుంచి బెయిల్ ఇవ్వడంతో విడుదలైన సత్యనారాయణను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో అరెస్టు చేసిన మంథని సిఐ, రామగిరి ఎస్సైలను సస్పెండ్ చేసి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలని బోర్డులు పెట్టుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి శ్రీధర్ బాబు, అయన తమ్ముడు శ్రీనుబాబును కోర్టులో దోషులుగా నిలబెడుతామని పుట్ట మధు హెచ్చరించారు.

# కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కోహెడ జూలై 11, శనిగరం గ్రామంలో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యతతో ఇళ్లను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందించారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాతి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మి గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉ ఒడడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉ ఒడి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మిక్స్ వెజిటబుల్ కర్రీ, సాంబార్, గుడ్డు కు బదులు సాంబార్ మరియు గుడ్డు మాత్రమే పెట్టడంతో మిక్స్ వెజిటబుల్ కర్రీ వండలేదని ఆగ్రహం వ్యక్తం చేసి తగు చర్య కోసం డీఈఓ కు వివరాలు పంపించాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం పదవ తరగతిని సందర్శించి విద్యార్థులకు మాట్లాడారు. తెలుగు భాష బోధన జరుగుతుండడంతో విద్యార్థులతో పద్యాలు చెప్పించారు.

# తూర్పు ఫ్యాన్ లో పదనిసలు

రాజమండ్రి, జూలై 11,మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమండ్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమండ్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమండ్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమండ్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది.రాజమండ్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాథం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే సమయంలో భరత్ కూడా జక్కంపూడి సోదరులపై ప్రత్యారోపణలు చేయడం జరుగుతోంది. రాజమండ్రి తరహాలోనే అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోనూ వైసీపీలో అంతర్యుద్ధం తారాస్థాయికి చేరుతోంది. ఇటీవల జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా వైసీపీ సీనియర్ నేత బోత్స సత్యనారాయణ కోసం ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలో మాజీ ఎంపీ చింతా అనురాధ ఫోటో వేయడంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిపై ఒక్కసారిగా ఫైర్ అయ్యారు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్. ఆమెకు ఏ ప్రోటోకాల్ ఉందని ఫోటో వేశారని ప్రశ్నించారు. దీనికి ఆయన కూడా గట్టిగానే సమాధానం ఇచ్చారు. ఆమె మాజీ ఎంపీ గనుక వేశానని చెప్పారు. అయితే అక్కడున్న కొంతమంది సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కానీ అంతుర్యుద్ధం ఆగలేదు. ప్రస్తుతం మరింత ముదిరిందంటున్నారు.అమలాపురం పార్లమెంటు కన్వీనర్ బాధ్యతలు విశ్వరూప్‌కు అప్పగించింది అధిష్టానం. అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను ఆయన కుమారుడు శ్రీకాంత్‌కు అప్పగించింది. అయితే ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన గనుక జరిగితే అమలాపురం అసెంబ్లీ సీటు జనరల్ అయ్యే అవకాశాలు లేకపోలేదు. దీంతో వీరంతా అల్లవరం నియోజకవర్గానికి వెళ్లే పరిస్థితి ఉంటుంది. మాజీ ఎంపీ స్వస్థలం అల్లవరం కావడంతో విశ్వరూప్ కుటుంబానికి అనురాధ పోటీ అవుతుందన్న ఉద్దేశ్యంతోనే విశ్వరూప్ ఇలా వ్యవహరిస్తున్నారా..? అనురాధ కూడా అల్లవరం నియోజకవర్గంపై కన్నేసిన క్రమంలోనే వీరిద్దరి మధ్య అగాథం నెలకొందా..? అన్న అనుమానం కోనసీమ ప్రాంతంలో ఉంది. మొత్తం మీద అటు రాజమండ్రి, ఇటు అమలాపురంలో మాత్రం వైసీపీ ముఖ్యనేతల్లో మాటల మంటలు అంటుకుని తారాస్థాయికి చేరుకుంటున్నాయి.

# పాదయాత్రలే తారక మంత్రమా



విజయవాడ, జూలై 11, వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షు జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు. ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు. కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ సమావేశంలో రెండేళ్ల తర్వాత వైయస్ జగన్ పాదయాత్ర స్టార్ట్ అవుతుందిని.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు.. మీతో మాట్లాడతారని పేర్ని నాని తెలిపారు ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేయడం, యువతను సమీకరించడానికి జగన్ పాదయాత్ర చేయాలనుకుంటున్నారు. జగన్ ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు. ఈ పాదయాత్ర జిల్లా స్థాయి సమావేశాలు , ప్లీనరీ సమావేశం తర్వాత ప్రారంభమవుతుందని ఇప్పటికే ప్రకటించారు. గతంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నుంచి 2019 వరకు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 341 రోజులలో 134 నియోజకవర్గాల గుండా పాదయాత్ర సాగింది. ఈ సారి పాదయాత్ర కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో ప్రజలతో మాట్లాడుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తుందని, ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, మరియు వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారిస్తుందని జగన్ చెబుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో జూఖీఅఖ 151 నుండి 11 సీట్లకు పడిపోయింది. జగన్ తన పార్టీని పునరుద్ధరించేందుకు ఈ పాదయాత్ర మాత్రమే మార్గంగా భావిస్తున్నారు. పాదయాత్రకు ముందు, జగన్ జిల్లా స్థాయి పర్యటనలు చేపడతారు. ఏపీ రాజకీయాల్లో పాదయాత్రలకు ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేయడం ద్వారా 2014లో అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఎన్నికకు ముందు ప్రతిపక్ష నేతలు పాదయాత్ర చేయడం కామన్‌గా వస్తోంది. 2009లో చంద్రబాబు పాదయాత్ర చేయ లేదు కానీ.. బస్సు యాత్ర చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవలేకపోయింది. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి బదులుగా ఆయన సోదరి షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పాదయాత్ర చేశారు. కానీ టీడీపీ విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం జగన్ పాదయాత్ర చేశారు. ఆయన ఘన విజయం సాధించారు. మళ్లీ 2024 ఎన్నికల కోసం టీడీపీ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టీడీపీ ఘన విజయం సాధించింది. అదే ట్రెండ్ ను కొనసాగిస్తూ.. రెండేళ్ల పాటు పాదయాత్ర చేయాలని జగన్ నిర్ణయించుకున్నారు.

# జిల్లాల ఫ్రీ బస్సులతో నష్టం రాదా..




ఒంగోలు, జూలై 11, ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు పదిహేనో తేదీ నుంచి అమలు కానుంది. గత ఎన్నికలకు ముందు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పిస్తామని కూటమి పార్టీ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఉచిత బస్సుకు ముహూర్తం ఖరారయింది. అయితే ఉచిత బస్సు ప్రయాణం కేవలం జిల్లాలకు మాత్రమే పరిమితం చేయడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బస్సు సర్వీసుల్లో అమలు చేస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం కేవలం జిల్లాలకే పరిమితం చేయడం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాదు. గత ప్రభుత్వం ఇరవై ఆరు జిల్లాలుగా చేసింది. పది ఉమ్మడి జిల్లాలను ఇరవై ఆరు జిల్లాలుగా మార్చింది. ప్రస్తుతం అవే జిల్లాలు కొనసాగుతున్నాయి. మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేయాలంటే ఉమ్మడి జిల్లాలోని తమ వాళ్లు ఉన్న ప్రాంతాలకు కూడా వెళ్లేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. జిల్లాలు కుదించడంతో విస్తీర్ణం కూడా తగ్గడంతో బస్సు ప్రయాణం చేసే వారి సంఖ్య కూడా తక్కువగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీకి కాని, ప్రభుత్వానికి కానీ పెద్దగా నష్టం ఉండదు. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని అద్దంకి బాపట్ల జిల్లాలో ఉంది. కానీ అద్దంకి ప్రజలు ఎక్కువగా ఒంగోలు వస్తుంటారు. కానీ ఒంగోలుకు అద్దంకికి చెందిన మహిళలు రావాలంటే ఉచిత ప్రయాణం కుదరదు. అంటే ప్రభుత్వానికి కూడా పెద్దగా భారం అని పించదు. బస్సుల్లో కూడా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మాదిరిగా రద్దీ ఉండదు. బస్సుల సంఖ్య పెద్దగా పెంచాల్సిన పని కూడా ఉండదు. ఎందుకంటే పని ఉంటేనే మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తారు. ఒకవేళ జిల్లా దాటి ప్రయాణించాలంటే ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఆటో కార్మికుల నుంచికూడా ప్రభుత్వానికి అసంతృప్తి పెద్దగా ఎదురు కాదు. ఎక్కువగా జిల్లాల్లో గ్రామాల మధ్య ఎక్కువగా షేరింగ్ ఆటోలు తిరుగుతుంటాయి. కానీ జిల్లాలో అయితే పరవాలేదు. కానీ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆర్టీసీ బస్సు అయినా ఒకటే..ఆటో అయినా ఒకటేనన్న ధోరణి ఆటోమేటిక్ గా కనపడుతుంది. మొత్తం మీద ఉచిత బస్సు పెద్దగా భారం లేకుండా ప్రయాణం సాగిస్తుందని అనుకోవాలి.

# ఆరోపణల ఆధారాలు చూపాలి

## లేకపోతే దాడులు తప్పవు

కాకినాడ,జక్కంపూడి కుటుంబంపై జనసేన పార్టీకి చెందిన నేతలు వివిధ మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ఆధారంతో చూపాలని లేని పక్షంలో తాము కూడా ఎదురుదాడి చేస్తామని వైసీపీ యువజన విభాగం ప్రాంతీయ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ హెచ్చరించారు..గురువారం సాయంత్రం కాకినాడలో గణేష్ బంధువుల స్వగృహంలో మీడియా నిర్వహించారు. తమ కుటుంబం గురించి జనసేన పార్టీ నేతలు బెట్టింగ్ మాఫియా, భూకబ్జాలు పేకాట క్లబ్బులు నిర్వహిస్తామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిలో ఆధారాలు చూపాలని తెలిపారు..ఓడిపోయిన గెలిచిన నిరంతరం ప్రజల్లోనే ఉంటామని తమ కుటుంబమే ఆ నియోజకవర్గాల్లో పాలన చేస్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. కూటమిగా వారు గెలిచారు తప్ప వారు బలం ఏమాత్రం లేదని కూటమి ఎప్పుడు బద్దలు అవుతుందో తెలియని అయోమయ స్థితిలో ఆ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారని విమర్శించారు...

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టిడ్కో భవనాలు..

కాకినాడ, జూలై 11, కాంద్రకోట గుర్తుంది కదా... గ్రామంలో అదృశ్య శక్తి తిరుగుతుందంటూ తీవ్ర అలజడి రేగడంతో నెల రోజుల పాటు ఆ గ్రామస్తులు కంటిమీద కునుకులేకుండా ఉన్నారు. అదిగో దెయ్యం అంటే ఇదిగో దెయ్యం అంటూ ఆగ్రామంలో తీవ్ర భయాందోళనల మధ్య ఎవ్వరిని కదిపినా భయపడుతూ దెయ్యం గురించి చెప్పిన వారే కనిపించారు. బోడసకుర్రు టిడ్కో భవనాల సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫ్లాట్లు పొందిన వారిలో చాలా మందికి సొంత ఇళ్లు ఉన్నందున ఇక్కడకు వచ్చి నివాసం ఉండడం లేదని, అయితే వారు అద్దెలకు ఇవ్వడంతో కొంత మంది ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అలాగే ఇక్కడ పలు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కూడా ఇక్కడకు వస్తున్నారని అంటున్నారు.. అయితే దెయ్యం తిరుగుతుందన్న పుకార్లు కొందరు సృష్టించినవా లేక నిజంగా అదృశ్య శక్తి తిరుగుతుందా అన్నది తేలాల్సి ఉంది. అక్కడ లక్షల రూపాయలు ఖర్చుచేసి యజ్ఞాలు చేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వచ్చి ఇవి అపోహ మాత్రమే అంటూ మూఢనమ్మకాలను నమ్మవద్దు అంటూ అవగాహన కల్పించారు.. అక్కడ సద్గుమనిగింది.. ఇప్పుడు అటువంటి పరిస్థితే ఓ గ్రామంలో నెలకొంటోంది. రాత్రి అయితే చాలు బయటకు వచ్చేందుకు చాలా భయపడిపోతున్నారు. బాబోయ్ దెయ్యం తిరుగుతుందంటూ బెంబేలెత్తిపోతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైనతేయకు ఆనుకుని ఉన్న గ్రామమే బోడసకుర్రు.. ఇది 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామం కాగా ఈ గ్రామంలో అమలాపురం పట్టణంలో ఇళ్లు లేని వారి కోసం 2016లో టిడ్కో భవనాలు నిర్మించింది అప్పటి ప్రభుత్వం.. ఈ భవనాలు నిర్మాణాలు పూర్తి అయిన లబ్ధిదారులకు ఇవ్వని క్రమంలో కోవిడ్ సమయంలో ఐసోలేషన్ వార్డులుగా ఈ భవనాలను ఆరోగ్యశాఖ ద్వారా వినియోగించారు. అప్పట్లో కోనసీమవ్యాప్తంగా కోవిడ్ బారిన పడి ఐసోలేషన్‌లో ఉండాల్సిన వారిని ఇక్కడికే తరలించి వారికి భోజన, వైద్య సదుపాయాలు కల్పించింది అప్పటి ప్రభుత్వం.. ఆ తరువాత వీటిని లబ్ధిదారులకు అందించింది. అప్పటి నుంచి ఈ టిడ్కో భవనాల్లో ఫ్లాట్‌లు దక్కించుకున్న వారు చాలా మంది అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇదో చిన్న గ్రామంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ దాదాపు 1000కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఈ టిడ్కో భవనాల సముదాయంలో దెయ్యం తిరుగుతందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాత్రి అయితే చాలు ఒంటరిగా బయటకు వచ్చేందుకు తీవ్ర భయపడిపోతున్నారట. టిడ్కో భవనాల్లో దెయ్యం తిరుగుతుందన్న ప్రచారాన్ని అందులో నివసిస్తున్న వారే కొందరు కొట్టి పడేస్తున్నారు. తాము ఇక్కడే ఉంటున్నామని, అర్ధరాత్రిళ్లు ఇంటికి ఒంటరిగా వస్తున్న సందర్భాలు చాలానే ఉంటాయని, అయితే అవేమీ ఇక్కడ కనిపించలేదన్నారు ఇక్కడే నివాసం ఉంటున్న బీఎస్పీ నాయకుడు వడ్డి వీరాస్వామి.. తాను ఇటీవలే అమావాస్య రోజున ఒంటరిగా ఈ ప్రాంతం అంతా కూడా తిరిగానని, అయితే తనకు దెయ్యం కనపడ్డది లేదన్నారు. దెయ్యం ఉంటే కొంతమందికి కనిపిస్తుందన్న వాదన నిజం అయ్యేలా తనకు కనిపించాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అయితే ఇక్కడే నివసిస్తున్న కొందరు అయితే రాత్రి వేళల్లో దెయ్యం అరుపులు వినిపిస్తున్నాయని, దెయ్యం తిరుగుతున్న ఆనవాళ్లు తమకు కనిపించాయని ధీమాగా చెబుతున్నారు..

# మళ్లీ అమల్లోకి అంబేద్కర్ ఓవర్ సీస్ పథకం

నెల్లూరు, జూలై 11,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త తెలిపింది. 'అంబేద్కర్ విదేశీ విద్యా నిధి' పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రకటించారు. ఎన్నికల హామీ మేరకు, త్వరలోనే నియమాలు రూపొందించి, ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోనున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఈ పథకం కింద రూ.364 కోట్లు ఖర్చు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తీపికబురు చెప్పింది.. మరో పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది.. ఈ మేరకు మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కీలక ప్రకటన చేశారు. 'అంబేద్కర్ విదేశీ విద్య పథకం (అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి)' పునరుద్ధరిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, త్వరలోనే దీనికి సంబంధించిన నియమాలను రూపొందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ మేరకు మంత్రి స్వామి విదేశీ విద్యకు సంబంధించి సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత టీడీపీ ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రారంభించింది.. అప్పుడు 4,923 మంది విద్యార్థులకు రూ.364 కోట్లు ఖర్చు చేశారు. ఏ యూనివర్సిటీలో సీటు వచ్చినా ఈ పథకం వర్తించేది. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలులో మార్పులు చేశారు.. ఈ మేరకు ఖీ ర్యాంకింగ్స్‌లో 200లోపు ఉన్న యూనివర్సిటీల్లో సీటు పొందిన వారికే ఈ ఫథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2024 ఎన్నికల సమయంలో కూటమి మేనిఫెస్టోలో విదేశీ విద్య పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు ఈ పథకం అమలుపై కసరత్తు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఉన్నట్లుగానే ఎక్కువమంది విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన కఠిన నిబంధనలను తొలగించి.. ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అర్హత వచ్చేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించనున్నారు. ప్రతి ఏడాది జులై, నవంబర్ నెలల్లో దరఖాస్తులు స్వీకరించాలని భావిస్తున్నారు.ఈ విదేశీ విద్య పథకం కింద.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు, బీసీ, మైనారిటీలకు రూ.20 లక్షలు, ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ.15 లక్షలు రూపాయలు చొప్పున అందించాలని భావిస్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అదనంగా నిర్వహణ ఖర్చుల కోసం మరో రూ.5 లక్షలు ఇవ్వాలని సూచించారు. పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ కోర్సులు చేసే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నారు.

# సెప్టెంబర్ 24 నుంచి బ్రహ్మోత్సవాలు

తిరుమల, జూలై 11, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ నెలలో తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. సెప్టెంబర్ 28న గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా చూడాలని టీటీడీ ఏఈవో ఆదేశించారుతిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ నెలలో జరగనున్నాయి. సెప్టెంబర్ 24 నుంచి.అక్టోబర్ 2వ తేదీ వరకూ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 16వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. సెప్టెంబర్ 23వ తేదీ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. సెప్టెంబర్ 24న ధ్వజారోహణం ఉంటుంది.బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వాహన సేవలు నిర్వహిస్తారు. ఇక తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన గరుడ వాహన సేవను సెప్టెంబర్ 28వ తేదీ జరగనుంది. అక్టోబర్ ఒకటో తేదీ రథోత్సవం నిర్వహిస్తారు. అక్టోబర్ రెండో తేదీ చక్రస్నానంతో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మరోవైపు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం.. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయనుంది. అలాగే , దివ్యాంగులు, వృద్ధులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేస్తారు.బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ ఏఈవో అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన చోట్లు శ్రీవారి భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని.. తిరుమలలో ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరి ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే గరుడ వాహన సేవ సందర్భంగా తిరుమల కొండపైకి వాహనాల రాకపోకలపైనా చర్యలు చేపట్టాలని సూచించారు

# ఆ ఐదుగురిపై వేటు ఖాయమా...

విజయవాడ, జూలై 11,ఏపీ క్యాబినెట్లో మార్పులు తప్పవా? ఓ ఐదుగురు మంత్రుల ఉద్వాసన తప్పదా? వారిపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారా? వారి పనితీరు మారడం లేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. నిన్న జరిగిన క్యాబినెట్ భేటీలో చంద్రబాబు మంత్రుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదే పదే పని తీరు మార్చుకోవాలని సూచించినా.. కొందరి తీరు మారకపోవడంపై ఆయన తీవ్ర అసహనంతో ఉన్నట్లు సమాచారం. రోజులు లెక్కబెట్టుకోవాలని.. మీ స్థానంలో కొత్త మంత్రులు వస్తారంటూ ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఓ ఐదుగురిపై తప్పకుండా వేటు వేస్తారని టాక్ ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. మిగతా 24 మంది మంత్రుల్లో.. జనసేన నుంచి ముగ్గురు.. బిజెపి నుంచి ఒకరు ఉన్నారు.. టిడిపి నుంచి 19 మంది మంత్రి పదవులు నిర్వర్తిస్తున్నారు. అయితే మెగా బ్రదర్ నాగబాబునుక్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా తేలింది. మరోవైపు మరో పదవిని బిజెపి కోరుతోంది. ఇంకోవైపు ఓ ముగ్గురు మంత్రుల పనితీరు బాగాలేదు. మరో ఇద్దరి తీరుపై ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ఐదుగురిని తొలగించి మంత్రి వర్గాన్ని విస్తరిస్తారని ప్రచారం నడుస్తోంది.ముఖ్యంగా ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి విషయంలో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

# ఈ హెల్త్ బెనిఫిట్స్ తెలిస్తే గోరింటాకు వెతికి తెచ్చుకుని మరీ పెట్టుకుంటారు




గోరింటాకు... వర్షాకాలం వచ్చిందంటే ఆషాడ, శ్రావణ మాసంలో మహిళలు పోటీ పడి పెట్టుకుంటూ ఉంటారు. అసలు గోరింటాకుతో కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఈ మాసాలలో ప్రత్యేకంగా గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. గోరింటాకు.. ఆరోగ్య ప్రయోజనాలు గోరింటాకు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది. గోరింటాకు ఒక సహజసిద్ధమైన కూలింగ్ ఏజెంట్ లా పనిచేస్తుంది. ఈ సీజన్లో వచ్చే సీజనల్ ఇన్ఫెక్షన్ల నుండి జ్వరం, జలుబు, దగ్గు తదితర రోగాల నుంచి మనల్ని కాపాడడానికి దోహదం చేస్తుంది. మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, శరీరం యొక్క వేడిని తగ్గించడానికి గోరింటాకు ఎంతో బాగా దోహదం చేస్తుంది. గోరింటాకుతో గుండెకు ఆరోగ్యం గోరింటాకు లో ఉండే సమ్మేళనాలు మన శరీరంలో రోగనిరోధక శక్తిని బాగా పెంచుతాయి. గోరింటాకు రక్తప్రసరణను మెరుగు పరచడంతో పాటు, గుండె ఆరోగ్యాన్ని కూడా మనకు మెరుగు చేస్తుంది. ఇక చర్మ ఆరోగ్యానికి కూడా గోరింటాకు ఎంతో బాగా దోహదం చేస్తుంది. చర్మంపై వచ్చే దురదలు, దద్దుర్లు వంటి చర్మ సమస్యలకు కూడా గోరింటాకు ఒక చక్కని పరిష్కారం. ఇన్ఫెక్షన్ ల నుండి కాపాడే గోరింటాకు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ, జుట్టు బలంగా పెరగడంలోనూ, జుట్టు రాలిపోయే సమస్య నుంచి విముక్తి కల్పించడంలోనూ గోరింటాకుకి ప్రత్యేకమైన స్థానం ఉంది. వర్షాకాలంలో కాళ్లు, చేతులు ఎక్కువగా నీళ్లలో ఉండడం వల్ల కాళ్లకు చేతులకు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అటువంటి చోట గోరింటాకు చాలా బాగా పనిచేస్తుంది. గోరింటాకు అరికాళ్ళ మంటను తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి గోరింటాకును రాయడం వల్ల కీళ్లనొప్పుల నుండి వారికి ఉపశమనం లభిస్తుంది. చేతులు, కాళ్ల నరాలకు చల్లదనం గోరింటాకు విత్తనాలకు విరోచనాలను తగ్గించే శక్తి ఉంది. తలనొప్పితో బాధపడేవారు మాడుకు గోరింటాకును పట్టించడం వల్ల వారికి తలనొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. చేతులు, కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల గోరింటాకు చేతులు, కాళ్ల నరాలకు చల్లదనాన్ని ఇచ్చి శరీరం రిలాక్స్ అవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గోరింటాకుతో లివర్ ఆరోగ్యం గోరింటాకు బెరడును లేదా ఆకులను నీళ్లలో నానబెట్టి దానిని తాగినట్లయితే అది మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గోరింటాకు నమలడం వల్ల చిగుళ్ల వ్యాధి తగ్గుతుంది. నోటిపూతకు కూడా గోరింటాకు ఒక చక్కని పరిష్కారం.

# యాంటీ బయాటిక్స్ అధికంగా వాడుతున్నారా? పొంచి ఉన్న పెను ప్రమాదం

యాంటీబయాటిక్స్.. మన ఆరోగ్యానికి అత్యంత ప్రమాదంగా మారుతున్న టువంటి పరిస్థితి ఉంది. ముఖ్యంగా గ్రామాలలో యాంటీబయాటిక్స్ వినియోగం అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. చిన్నచిన్న అనారోగ్యాలకు సైతం యాంటీ బయాటిక్స్ వినియోగించడం గ్రామాలలో ప్రధానంగా కనిపిస్తుంది. యాంటీ బయాటిక్స్ వాడకం గురించి గ్రామాలలో సరైన అవగాహన లేకపోవడం కారణంగా, ప్రజలు వాటి గురించి తెలియక విపరీతంగా వినియోగిస్తున్నారు. విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ వాడకం



అంతేకాదు జలుబు, దగ్గు, జ్వరం వంటి చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు కూడా యాంటీబయాటిక్స్ ను ఉపయోగిస్తే త్వరగా ఉపశమనం కలుగుతుందని భావించి వాటిని వాడుతున్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో ఇప్పటికీ సరైన వైద్య సహాయం లేకపోవడం వల్ల మెడికల్ షాపులలో అడిగి యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి వాటిని వినియోగిస్తున్న పరిస్థితులు ప్రస్తుతం గ్రామాలలో ఉన్నాయి. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ సమస్య వీటివల్ల అనేక దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. విపరీతంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల బాక్టీరియా అభివృద్ధి చెందినప్పుడు యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సంభవిస్తుంది, ఫలితంగా మనం వాడిన మందులు ప్రభావవంతంగా ఉండవు. గ్రామీణ ప్రాంతాలలో, ఇది యాంటీబయాటిక్స్ అధిక వినియోగం ఒక ముఖ్యమైన సమస్యగా మారుతోంది. ఈ ప్రాంతాలలోని అనేక మంది ప్రజలు ప్రిస్క్రిప్షన్ల లేకుండా స్థానిక ఫార్మసీలపై ఆధారపడి ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల ఇది రెసిస్టెన్స్ ప్రమాదాన్ని పెంచుతుంది. యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ యాంటీబయాటిక్స్ వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలు కూడా కలుగుతాయి. కొన్ని రకాల యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ కు కారణమవుతాయి. వాంతులు, విరోచనాలు, వికారం, ఎలర్జీ వంటి ఇతర సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇక అవసరం లేనప్పుడు యాంటీబయాటిక్స్ వాడడం అనవసరమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. నిజంగా అవసరం అయినప్పుడు యాంటీబయాటిక్స్ సరిగా పనిచేయని పరిస్థితి వస్తుంది. ఇది అనవసరమైన వైద్య ఖర్చులకు కారణంగా మారుతుంది. గ్రామాల్లో యాంటీ బయాటిక్స్ వాడకం తగ్గించేలా ఇలా చెయ్యాలి ముఖ్యంగా గ్రామాలలో ఉన్నటువంటి ఈ సమస్యను తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలను యాంటీబయాటిక్స్ వాడకం విషయంలో చైతన్యవంతుల్ని చేయాలి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను మెరుగుపరిచి, మెడికల్ షాపులలో నేరుగా మందులు ఇచ్చే విధానాన్ని అరికట్టాలి. వైద్య సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకుండా నిరోధించేలా చర్యలు తీసుకోవాలి.

# పరగడుపునే పుదీనా ఆకులను తింటే – ఆ మందుల కంటే పవర్ ఫుల్..!!

పుదీనా. ఒక ప్రత్యేకత స్వభావం కలిగినది. పుదీనా ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అనేక మందుల తయారీలో ఉపయోగిస్తారు. పుదీనా ఆకులను రోజూ ఉదయం పరగడుపునే తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాని ఆయుర్వేద వైద్యుల మాట. అనేక వ్యాధులను తగ్గించటంలో పుదీనా క్రియాశీలకంగా పని చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఈ పుదీనా ఆకులను తింటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. అదే విధంగా జీర్ణ సమస్యలతో పాటు గా మరెన్నో అనారోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతుంది. పుదీనా ఆకులు జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే ఈ ఆకు లను తింటే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనా ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి.



ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. పుదీనా ఆకులను తినడం వల్ల దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. పుదీనా ఆకులను ఉదయం తింటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. ఇది క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఖాళీ కడుపుతో ఈ ఆకులను తింటే శరీరం లోని వ్యర్థాలు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. ఆయా భాగాల పనితీరు మెరుగు పడుతుంది. ఇక, పుదీనాలో ఉండే మెంథాల్ సహజసిద్ధమైన డికంజెస్టెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శ్వాస నాళా ల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దగ్గు, జలుబు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనాను తీసుకోవడం వల్ల దాని వాసనకు, అందులో ఉండే సమ్మేళనాలకు ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. పుదీనాలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, రోజ్‌మరినిక్ యాసిడ్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి ఉంటాయి. ఇవన్నీ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గి స్తాయి. పుదీనాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీని వల్ల మొటిమ లు, మచ్చలు, ఇతర చర్మ సమస్యలు తగ్గిపోతాయి. పుదీనా ఆకులను పరగడుపునే 5 నుంచి 7 నమిలి తినాలి. ఇలా.. పుదీనా ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు పొందవచ్చు.

# చియా సీడ్స్ తీసుకున్న ఆ తరువాత ఆ పని చేయకపోతే కష్టం

ప్రస్తుతం చియా సీడ్స్ చాలామంది ఆహారంలో ఒక భాగంగా మారాయి. పోషకాల విషయంలో వీటిని సూపర్ ఫుడ్ గా చెప్పుకోవచ్చు. చాలా సులభంగా ఎలాంటి ఆహారంలోనైనా కలుపుకోవచ్చు. గ్రానోలా, స్మూతీస్, పుడ్డింగ్, సలాడ్ డ్రెస్సింగ్, మఫిన్స్, చియా వాటర్ వంటి వాటిలో కూడా వీటిని ఉపయోగించవచ్చు. చియా గింజలను ప్రతిరోజూ తినడం మంచిదేనా? అనే విషయంపై డైటీషియన్లు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. చియా గింజలు అంటే ఏమిటి? చియా సీడ్స్.. ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాలలో పెరిగే చియా మొక్క నుండి వస్తాయి. చియా సీడ్స్ నీటిని పీల్చుకుని వాటి పరిమాణం కంటే 10 నుండి 12 రెట్లు ఎక్కువగా వ్యాకోచిస్తాయి. వీటి ప్రత్యేకత ఇదే. నీటిలో కరిగే ఫైబర్ అధికంగా ఉండటం వల్లే ఈ సీడ్స్ ఇలా వ్యాకోచిస్తాయి.‘ అందుకే చియా సీడ్స్ మొక్కల ఆధారిత లేదా పాల పదార్థాలను చిక్కగా చేసి క్రీమీ పుడ్డింగ్‌గా మారుస్తాయి. చియా సీడ్స్ లలోని ఫైబర్ కారణంగానే ఇవి బరువు తగ్గడానికి, మలబద్ధకం నివారణకు సహాయపడతాయి. చియా గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? చియా గింజల్లో అనేక




ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ప్రతి పోషకం దాని స్వంత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చియా గింజలను ప్రతిరోజూ తినడం సురక్షితమేనా? చియా గింజలను ప్రతిరోజు తినడం సురక్షితమే అయినప్పటికీ, వాటిని తిన్నప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. “ఫైబర్ సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే, కానీ ఎక్కువ ఫైబర్ తింటే కొన్నిసార్లు సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి” అని డాక్టర్ బియాస్ హెచ్చరించారు. “ఎక్కువ ఫైబర్ తీసుకుని తగినంత నీరు తాగకపోతే మలబద్ధకం మరింత తీవ్రమవుతుంది.. అని ఆయన అన్నారు. చియా గింజల్లోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థ నుంచి నీటిని గ్రహిస్తుంది. గింజలు కడుపులో వ్యాకోచిస్తాయి. కాబట్టి తగినంత నీరు తాగడం ద్వారా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. రోజుకు కనీసం 64 నీబీనిఇవబ (8 కప్పులు) నీరు తాగాలని డాక్టర్ బియాస్ సూచిస్తున్నారు. నానబెట్టిన చియా గింజలను ఒక టేబుల్ స్పూన్ కంటే ఎక్కువ తీసుకోకూడదని డైటీషియన్ సాసెడా సూచిస్తున్నారు. ఒకవేళ పొడి చియా గింజలను తింటే ఒక టీస్పూన్ మాత్రమే తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రేగు సిండ్రోమ్, డైవర్టికులోసిస్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు చియా గింజలను తీసుకోవడం వల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. తగినంత నీటీని తీసుకోవడం వల్ల చియా సీడ్స్ నుంచి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. చియా గింజలతో ఏమి తయారు చేయాలి? చియా పుడ్డింగ్, స్మూతీస్ కాకుండా చియా గింజలను ఉపయోగించడానికి మరికొన్ని మార్గాలు ఉన్నాయి. ఎనర్జీ బాల్స్ లేదా గ్రానోలా బార్స్– ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వుల పరిమాణాన్ని పెంచడానికి మీకు ఇష్టమైన వంటకానికి ఒక టీస్పూన్ చియా గింజలను కలపండి. చియా గింజలను బ్రెడ్‌లో కలిపి కాల్చి, శాండ్‌విచ్‌లు లేదా ఉదయం అల్పాహారంగా తీసుకోవచ్చు. చియా సీడ్ ఫ్లోర్: చియా సీడ్స్ ను పిండిలా చేసి, దానితో చపాతి వంటి వివిధ రకాల వంటలు చేసుకోవచ్చు. క్రంచీ టాపింగ్: సలాడ్లు, పెరుగు, నిమ్మరసం వంటి ద్రవపదార్థల్లో చియా సీడ్స్ ను కలపవచ్చు. ముగింపు చియా గింజలు చాలా మందికి సురక్షితమే అయినప్పటికీ వాటిని తినేటప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. చియా గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనివల్ల ఒకేసారి ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది.



# రెడ్ వైన్ తో ఆరోగ్య ప్రయోజనాలు - ఎంత సేవించాలి..!?

రెడ్ వైన్. ఈ మధ్య కాలంలో ఆరోగ్య పరమైన అంశాల్లో తరచూ ఈ రెడ్ వైన్ గురించి ప్రస్తావన వస్తోంది. రెడ్ వైన్ పరిమితంగా తీసుకోటం ద్వారా ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు చెప్పటమే ఇందుకు ప్రధాన కారణం. రెడ్ వైన్‌లో మన శరీరానికి ఉపయోగపడే అనేక సమ్మేళనాలు ఉంటాయి. తద్వారా ఆరోగ్య పరమన ప్రయోజనాలు అందుతాయి. అయితే, అసలు ఈ రెడ్ వైన్ ఎప్పుడు తీసుకోవాలి..ఎంత మోతాదులో తీసుకోవాలనేది కీలక అంశం. రెడ్ వైన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అలాగే కాటెకిన్స్, ప్రో ఆంథో సయనైడిన్స్ కూడా రెడ్ వైన్‌లో ఉంటాయి.




ఇవన్నీ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారిస్తుంది. వైన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అయిన రెస్వెరెట్రాల్, పాలిఫినాల్స్ రక్త నాళాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గేట్లు చేస్తాయి. ఫలితంగా రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరిగిపోతాయి. రక్త నాళాల వాపులు సైతం తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. రెడ్ వైన్‌ను సేవిస్తుంటే శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ వైన్ ఎంతగానో మేలు చేస్తుంది. రెడ్ వైన్‌లో ఉండే రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం కారణంగా ఈ వైన్ ను సేవిస్తుంటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. ప్రోస్టేట్, బ్రెస్ట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు జీర్ణశక్తి మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. కాగా, రెడ్ వైన్‌ను వారంలో 2 సార్లు తాగవ చ్చని, ఒక్కోసారి 150 ఎంఎల్ వరకు సేవించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ఇలా తాగ డం వల్ల లాభాలే ఉంటాయని అంటున్నారు.



# సినిమా



## మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్



మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్‌ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.

## నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.




## సిద్ధూ కొత్త సినిమా బడాస్




టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు- తెలిపింది.రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్- టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.

## మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

### వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు- తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ-మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు- చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.






## రాజుగాని సవాల్ టీజర్ విడుదల

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న చిత్రం 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. దీంతో తాజాగా ఈ మూవీ టీజర్ ను జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ లో ఏర్పాటు- చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. బాపిరాజు గారు నాకు చాలా దగ్గరి వ్యక్తి. ఆయన ఏదైనా సినిమా తీసుకునే ముందు చాలా ఆలోచిస్తారు. 'రాజు గాని సవాల్' సినిమాను ఆయన తీసుకున్నారంటే అది తప్పకుండా బాగుంటు-ంది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్



సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ.. రాజు గాని సవాల్' టీ-జర్ ను రిలీజ్ చేసిన జగపతి బాబు గారికి థాంక్స్. మా మూవీ హైదరాబాద్ కల్చర్ ను చూపిస్తూ, తెలంగాణలో ఫ్యామిలీ బాండింగ్ ను రిఫ్లెక్ట్ చేసేలా ఉంటుంది. ఇక్కడ బ్రదర్ సిస్టర్ మధ్యలో బాండింగ్ ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలో బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న రిలేషన్ ఎలా ఉంటుందని చూపించాం. హైదరాబాద్ లో జరిగే కల్చరల్ ఈవెంట్ లో ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది సహజంగా తెరకెక్కించేందుకు లోయర్ ట్యాంక్ బండ్ లోని కవాడిగూడ లో రియల్ లొకేషన్స్ లో షూటింగ్ చేశాం. తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా సాగే క్లాసిక్ మూవీ ఇది. ఈ సినిమా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు. హీరోయిన్ రితికా చక్రవర్తి మాట్లాడుతూ.. 'మా సినిమాను సపోర్ట్ చేస్తూ మా మూవీ టీ-జర్ రిలీజ్ చేసిన జగపతిబాబు గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో నటించే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. రాజు గాని సవాల్ సినిమా నేటివ్ ఎలిమెంట్స్ తో పక్కా లోకల్ గా ఉండి ఆకట్టు-కుంటు-ంది. ఈ సినిమాకు వర్క్ చేసిన ప్రతి ఒక్కరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. రాజు గాని సవాల్ సినిమా సక్సెస్ అవుతుందని మేమంతా ఆశిస్తున్నాను' అన్నారు.

## ఆగస్ట్‌7న కూలీ ప్రీ రిలీజ్ ఈవెంట్

తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ'. తమిళ టాప్ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అక్కినేని నాగార్జున, కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటు-డు సౌబిన్ సాహిర్, కట్టప్ప సత్యరాజ్ వంటి స్టార్స్ నటిస్తున్న ఈ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేస్తూ చికిటు- అని సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగులోను ఈ సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. కూలీ తెలుగు హక్కులను రూ. 45 కోట్లకు కొనుగోలు చేసారు ఆసియన్ సురేష్. అయితే తెలుగు స్టేట్స్ లో భారీ ఓపెనింగ్ రాబట్టాలంటే ఇప్పుడున్న బజ్ సరిపోదు. అందుకోసం రజినీ రంగంలోకి దిగాలి. ఈ నేపథ్యంలోనే కూలీ తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. అందుకోసం ఆగస్టు 7 డేట్ ను ఫిక్స్ చేసారు తెలుగు పంపిణీదారులు. ఈ ఈవెంట్ కు సూపర్ స్టార్ రజనీకాంత్ తో పాటు- లోకేష్ కనగరాజ్, అక్కినేని నాగార్జున హాజరుకానున్నారు. కూలీ నుండి సెకండ్ లిరికల్ సాంగ్ ను ఈ వచ్చే వారం విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అక్కినేని నాగార్జున, పూజ హెగ్డే కాంబోలో రాబోతున్న ఈ సాంగ్ ను అనిరుద్ ఓ రేంజ్ లో ట్యూన్ చేసాడనే టాక్ ఉంది.

# ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



విశాఖపట్నం(విజయ సారథి): శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ప్రపంచ జనాబా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ ర్యాలీ సత్యం జంక్షన్ మీదుగా మరలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వరకు జరిగింది.డా.పి.జగదీశ్వర రావు మాట్లాడతూ ఈ సంవత్సరం నినాదం "ప్రణాళికాబద్దమైన మాతృత్వం కోసం గర్భధారణ ల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం", అని నినాదం చేస్తూ ర్యాలీ కొనసాగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ పట్టణ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రము లలో ఉన్న ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగానే కాకుండా మిగతా రోజులలో కూడా కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైనటు వంటి ఐయుసిడి, నోటిమాత్రలు, అంతర ఇంజక్షన్లు, నిరోద్ లు, గురించి ప్రజలకు చైతన్య పరచాలని తెలియచేసారు. తదుపరి జిల్లా విస్తరణ మరియు ప్రచారణ అధికారి బి.నాగేశ్వర మాట్లాడుతూ టీనేజ్ లో గర్భం దాల్చకుండా చూసుకోవాలని, వివాహ వయస్సు 20 సం"లు దాటిన తర్వాత పెళ్ళైన వారు కుటుంబ నియంత్రణ, తాత్కాలిక పద్ధతులు పాటించాలని తెలియచేసారు. తదుపరి జిల్లా గణాంక అధికారి బి.విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం మరియు ప్రణాళిక ప్రకారం వాక్సినేషన్ చేసుకోవాలని, మరియు తాత్కాలిక పద్ధతులైన గర్భ నిరోధక మాత్రలు, పి.పి.ఐ.యు.సి.డి. పద్ధతులు వాడాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డా.ఆర్.రమేష్, డి ఎ ఎల్ టి ఓ, డా.హారిక, ఆర్ బి ఎస్ కే, జిల్లా సమన్వయకర్త, డా.ఎన్.వి.సమత, డబ్ల్యూహెచ్వో, జిల్లా ప్రోగ్రాం అధికారులు, శ్రీ శశి భూషణ్, డిపిఓ- ఎన్ హెచ్ ఎం, మలేరియా సిబ్బంది, టి.బి సిబ్బంది, వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మరియు శ్రీ నాగభూషణం, ఎంపిహెచ్ ఈఓ పాల్గొన్నారు

# ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియాకీలకం

## యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో కలెక్టర్

విజయవాడ,జులై 11:రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన విజయవాడను సిటీ- ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దేందుకు, ఎన్టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని, యోగాంధ్ర వంటి వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియా చేస్తున్న కృషి అనిర్వచనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీ శుభలగ్నం వేదికలో జరిగిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన యోగాంధ్ర విజయవంతానికి మీడియా విశేష కృషిచేసిందని.. వైబ్రెంట్ విజయవాడతో పాటు- జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేందుకు ఇదేవిధమైన చేయూత నందించాలని పేర్కొన్నారు. మీడియా వార్తలు, కథనాలతో ప్రజల్లో యోగా ఔన్నత్యంపై మంచి అవగాహన ఏర్పడిందని, యోగాంధ్ర కార్యక్రమ రూపకల్పన ఉద్దేశాలు, లక్ష్యాలు ప్రజలకు చేరువచేసేందుకు దోహదం చేశాయన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెడుతున్నామని, -టె-ంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు రూపొందించామని వివరించారు. మూలపాడు బటర్÷-లఫై పార్క్- జీవవైవిధ్య పార్కు, బుద్ధిస్ట్ సర్క్యూట్, కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తదితరాలకు కృషిచేస్తున్నట్లు- వివరించారు.

# హోటల్ కార్మికుడిపై దాడి.. షిండే వర్గం ఎమ్మెల్యేపై కేసు నమోదు



న్యూఢిల్లీ: మహారాష్ట్రలో శివసేన షిండే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ పై కేసు నమోదైంది. ఓ హోటల్ కార్మికుడిపై దాడి కేసులో ముంబై పోలీసులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.ముంబై చర్చిగేట్‌లోని ఎమ్మెల్యేల క్యాంటీన్‌లో తనకు వడ్డించిన ఆహారం రుచిగా లేదని, కుళ్లిపోయిందని ఆరోపిస్తూ క్యాంటిన్ కార్మికుడు, మేనేజర్, ఇతర సిబ్బందిపై పిడిగుద్దులు కురిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ఇటీవలే సోషల్ మీడియాలో వైరల్ కాగా.. ఎమ్మెల్యే తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమైంది. మహారాష్ట్ర అసెంబ్లీ, విధాన సభలో ఈ అంశాన్ని ప్రతిపక్షాలు, శివసేన (ఉద్ధవ్) వర్గం లేవనెత్తాయి.ఇక ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. ఈ విషయంపై విచారణ జరిపి పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత ఎమ్మెల్యేపై పోలీసులు చర్యలు చేపట్టారు. కాగా, ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాల్లో చిక్కుకుకోవటం కొత్తేమీ కాదు. గతేడాది సెప్టెంబర్‌లో కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ నాలుకను కోసిన వారికి రూ.11 లక్షల బహుమతి ఇస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం పై అవగాహన ర్యాలీ

.తిరుపతి(విజయ సారథి):"ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భముగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా.బాలక్రిష్ణ నాయక్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 11 వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవం" జరుపుకొంటున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం " ప్రణాలికా బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం" అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహిస్తునట్లు తెలిపారు. దంపతులు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలని కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులు (కండోమ్, గర్భనిరోధక మాత్రలు , మధ్యంతర ఐయుడి,



ప్రసవానంతర ఐయుడి, అంతర ఇంజక్షన్)సరియైన వివాహ వయస్సు (అమ్మాయికి 21మరియు అబ్బాయికి 25 సంవత్సరములు) మరియు యుక్త వయస్సు లో గర్భధారణవలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ,దీని వలన రక్తహీనత, మాతా శిశు మరణాలను నివారించవచ్చునని తెలిపారు. అలాగే బాల్య వివాహాలను నివారించాలని జనాభా స్థిరీకరణ లో మగ వారి పాత్ర ముఖ్యమని కుటుంబ సంక్షేమం సమాజ సంక్షేమం గా భావించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాస రావు, డిప్యూటి డి ఎమ్ హెచ్ ఓలు డాక్టర్ సెల్వియా, డాక్టర్ శ్రీని వాసులరెడ్డి, డాక్టర్ హరిత,డిఐఓ డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్,డిస్ట్రిక్ట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, డిప్యూటీ డి ఇ ఎం ఓ లు కిరణ్ కుమార్, ఖాజావలి, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్ వైజరి సిబ్బంది ,ఆశా కార్యకర్తలు ,నర్సింగ్ మరియు ఎంపిహెచ్ డబ్ల్యు ట్రైనింగ్ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమం ద్వారా సామాజిక అభివృద్ధికి ముందడుగు

## 5 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి(విజయ సారథి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి- 4 పీపుల్స్ పార్టిసిపేషన్ ఫర్ ప్రోగ్రెస్ ప్రాస్పరిటి కార్యక్రమం కింద, తిరుపతి జిల్లాలో సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా జిల్లాలో అందరికీ ఆదర్శప్రాయంగా మొదటగా 5 బంగారు కుటుంబాలను దత్తతగా తీసుకొని తన బాధ్యతను చాటి చెప్పిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ తిరుపతి తిరుచానూరు సమీపంలో గల నక్కల కాలనీకి చెందిన నాలుగు కుటుంబాలను, దామినేడుకు చెందిన 1 కుటుంభాన్ని మొత్తం 5 కుటుంబాలను దత్తత తీసుకొని క్రమంలో ఆ కుటుంబ సభ్యులు అందరూ కలిసి కలెక్టర్ గారికి కృతజ్ఞత భావంతో ధన్యవాదాలు తెలిపారు. బంగారు కుటుంబాల వివరాలు 1. ఎన్. సావిత్రమ్మ, ఏలుమలై కుటుంబం 2. వేదవల్లి, విజయశాంతి, విష్ణు అనిత, గంగోత్రి, బాబు కుటుంబం 3. అంబికా, నందు, వీరభద్ర, చిన్నతంబి కుటుంబం4. బలరాం, అనిత, కర్ప స్వామి, గాంధీ, శాంతి కుటుంబం5.దామినేడుకు చెందిన విజయశాంతి, బాబు, ధనుష్, యోగి కుటుంబంకలెక్టర్ గారు ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు, ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలలో పునాదులు ఏర్పడేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కుటుంబాల సంక్షేమం కోసం వ్యక్తిగతంగానే కాకుండా, జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల సహకారంతో కూడిన సమన్వయంతో సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అధికారులకు ప్రజా ప్రతినిధులకు , సమాజసేవకులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుంటే గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని కలెక్టర్ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా యంత్రాంగం ప్రజలతో నేరుగా అనుసంధానం సాధించి, అభివృద్ధిని క్రియాశీలంగా అమలు చేయడమే లక్ష్యమని అన్నారు.



# స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలకు ఆసరా

## బోయ కౌలుట్లయ్య కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థికసాయం

## మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు(విజయ సారథి):స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్-మార్గదర్శి - బంగారు కుటుంబం కింద గోనెగండ్ల నివాసి బోయ కౌలుట్లయ్య అనే రైతు కుటుంబానికి కలెక్టర్ రూ.2 లక్షల చెక్ ను అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్య పేదరికం వల్ల ఇబ్బందులు పడుతుండడంతో బంగారు కుటుంబం గా గుర్తించి మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.2 లక్షల రూపాయల డబ్బుతో పాడి గేదెలను కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించుకోవాలని కలెక్టర్ కౌలుట్లయ్యకు సూచించారు. మంచి పాడి గేదెలను చూసి ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.మిగిలిన డబ్బుతో ఏవైనా లోన్ లు ఉంటే తీర్చేసుకుని వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతుకు తెలిపారు.బంగారు కుటుంబం గా గుర్తించిన కౌలుట్లయ్య కుటుంబానికి మార్గదర్శిగా సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు రూ.2 లక్షలు అందించడం అభినందనీయమని కలెక్టర్ డా.సుధాకర్ రావు ని అభినంది ంచారు.అవకాశమున్న వారు ఈ విధంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఆర్థిక సాయమే చేయనక్కర్లేదని, బంగారు కుటుంబాలకు మెంటార్ గా విద్యా, ఉపాధి తదితర అంశాల్లో గైడెన్స్ ఇచ్చి వారికి తగిన సహకారం అందించవచ్చని కలెక్టర్ సూచించా రు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులే కాకుండా ఉద్యోగులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.పీ-4ను జయప్రదం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి నిపుణుడు డా.సుధాకర్ రావు, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

# జిల్లాలో ఏపి లెజిస్లేచర్ కమిటీ పర్యటన

## ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలపై అధికారులతో కమిటీ సమీక్ష

## ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సమావేశం



విశాఖపట్నం(విజయ సారథి):రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ, వాటి కార్యకలాపాలు, పనితీరు, అకౌంట్ల ఆడిటింగ్ పై పరిశీలనకు ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన లెజిస్లేచర్ కమిటీ జిల్లా పర్యటనను శుక్రవారం ప్రారంభించింది. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఈ కమిటీ శుక్రవారం ఉదయం జిల్లాకు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యింది. ఛైర్మన్ కూన రవికుమార్‌తో పాటు కమిటీలో సభ్యులుగా వున్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబీ నాయన), గిడ్డి సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొని పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారులతో చర్చించి ఆయా సంస్థల నిర్వహణకు సంబంధించి వార్షిక నివేదికలు, అకౌంట్ల ఆడిట్, పనితీరుకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఏ. జాయింట్ కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అధికారి మాధవి, ఏపిఐఐసి అధికారులు తమ సంస్థల పనితీరు, కార్యకలాపాలపై కమిటీకి వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును మదింపుచేసి వాటి అకౌంట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణపై నివేదికలను పరిశీలించి, వాటి నిర్వహణను మెరగుపరిచేందుకు ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు చేస్తుందని ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలపై, అకౌంట్ల నిర్వహణ, ఆడిట్ పై పూర్తిస్థాయి సమాచారంతో కూడిన నివేదికలు అందజేసినపుడే తాము ప్రభుత్వానికి సరైన నివేదికలు అందించగలమని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పదహారేళ్ల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా నిర్వహిస్తోందని ఛైర్మన్ రవికుమార్ పేర్కొన్నారు.విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యక్రమాలు, చేపట్టిన ప్రాజెక్టులపై జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ తరపున జాయింట్ కమిషనర్ రమేష్ సంస్థ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విశాఖ నగరాభివృద్ధి సంస్థ ద్వారా న్యాయ వివాదాల సత్వర పరిష్కారానికి చేసిన ఏర్పాట్లపై కమిటీ ఆరా తీసింది. ప్రజలకు త్వరగా సేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక జ్యుడిషియల్ ప్యానెల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సూచించారు. విఎంఆర్‌డిఏ అకౌంట్ల ఆడిట్ గురించి కూడా తెలుసుకున్నారు.ఏపి పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కేటాయించిన భూములు, వాటిని ఏ మేరకు సద్వినియోగం చేసుకొని పరిశ్రమాలు ఏర్పాటు చేస్తున్నారనే అంశంపై కమిటీ సభ్యులు చర్చించారు. ఆయా భూములను పారిశ్రామిక వినియోగానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినపుడు ఏ రకమైన చర్యలు చేపట్టారనే అంశంపై కూడా కమిటీ సభ్యులు ఆరా తీశారు. ఆయా పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనల మేరకు అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు.శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యకలాపాలపై అక్కడి మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు వివరించారు.పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ జి.వి.బి.జగదీష్ వివరించారు.సమావేశంలో ఏపి లెజిస్లేచర్ కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సింహాచలం, మెడ్ టెక్ జోన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల పర్యాటక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, మాధవీలత, వి.ఎం.ఆర్.డి.ఏ. ఎస్టేట్ ఆఫీసర్ బి.దయానిధి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు తప్పకుండా పంటల భీమా చేయాలి

పంటల బీమాపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల(విజయ సారథి):జిల్లాలోని రైతులందరూ తమ పంటలకు తప్పకుండా పంటల బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ పై అగ్రికల్చర్, హార్టికల్చర్, బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో రైతులు వివిధ రకాల పంటలు పండిస్తుంటారని రైతులు వేసే ప్రతి పంటకు తప్పనిసరిగా పంటల బీమా చేయించాలన్నారు. పంటల బీమా చేయించడం వల్ల తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయి న రైతులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లిస్తారన్నారు. కావున రైతులు ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు.పంటల బీమాకు సంబంధించి కౌలు రైతులతో సహా పంట వేసిన ప్రతి రైతు పంటల బీమాలో చేరడానికి అర్హులన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని రైతులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఖరీఫ్, 2025 సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు సాగు చేశారో ఆ పంటలన్నింటికీ క్రాఫ్ ఇన్సూరెన్స్ తప్పకచేయించే విధంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, అధికారులు సిబ్బంది రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రైతులు తాము వేసిన పంటలకు సంబంధించి ఎటువంటి సందేహాలున్న దగ్గరలోని ఆర్ఎస్ కె కేంద్రాలకు వెళ్లి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలు ఎరువు మందులు పంపిణీ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుంచి సమస్యలు రాకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ప్రతితల్లికీ ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ పథకం ద్వారా ఎటువంటి చిన్న సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఏడి నాగరాజు, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, అగ్రికల్చర్ ఏవోలు, ఉద్యానవన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీ

కర్నూలు(విజయ సారథి):సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మరియు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి శుక్రవారం మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. జడ్జి మాట్లాడుతు ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉ పయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ను ఉపయోగించుకుని ప్రజలు తమ కేసులను త్వరగా పరిష్కరించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. ఈ ర్యాలీ లో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, శిక్షణ పొందిన మీడియేషన్ న్యాయవాదులు నాగశేషయ్య, యూ. వి. లక్ష్మి, ఎస్సీ ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. శ్రీహరి మరియు న్యాయవాదులు, ట్రైని న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ మరియు పోలీసులు పాల్గొన్నారు.



# కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుంది

రాష్ట్ర మంత్రి టి.జి భరత్






కర్నూలు(విజయ సారథి):రానున్న రోజుల్లో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన మై సిటీ- మై రోల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటుచేస్తుందన్నారు. కర్నూలు విద్యార్థులు అనంతపురంలో ఏర్పాటుచేసే ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికనోడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు వచ్చి రానున్న రోజుల్లో కర్నూలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. పార్కింగ్, ఆక్రమణల విషయంలో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఐఎన్టీయూసీలో చేరిక

కర్నూలు(విజయ సారథి):కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ వీధిదీపాల మరమ్మత్తుల విభాగం సభ్యులు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు బి బతుకన్న సమక్షంలో జిల్లా ఐఎన్టియుసి కార్మిక సంఘంలో చేరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూకర్నూల్ మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ కార్మికులు శుక్రవారం నూతనంగా ఐఎన్టీయూసీలో చేరడం చాలా సంతోషంగా ఉందనీ ఎందుకంటే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు చాలా ఉన్నాయనీ. ఈ సమస్యలన్నీ పరిష్కరించుకోవడానికి ఐఎన్టియుసి లో జాయిన్ కావడం జరిగింది వారి జీతాలు నాలుగు నెలలైనా ఇవ్వకుండా ఉండడం వారి యొక్క కుటుంబంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని పిల్లల ఫీజులు కట్టలేక ఇంటి కిరాయిలు కట్టలేక ఇంట్లో పోషణ లేక జీతాలు రానందున ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ ని ఏఈ, డిఈ, ని ఎన్నిసార్లు కలిసినా ప్రయోజనం లేకపోవడం చాలా బాధాకరని ఏరోజు కూలి ఆరోజు ఇస్తేనే పూట గడవడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో నాలుగు నెలలైనా జీతాలు రాకుంటే ఏ విధంగా బ్రతకాలని మున్సిపల్ కమిషనర్ వీరి సమస్యలు త్వరలో పరిష్కరించాలని 19000 నుండి 12 వేలకు తగ్గించినారని వారికి రోజు కూలి మాదిరిగా పని చేయించు కుంటున్నారు. వారికి పిఎఫ్ సౌకర్యం లేదు, ఈఎస్ఐ సౌకర్యం లేదు ప్రమాదాలు జరిగితే సెలవులు ఇవ్వడం లేదు. గవర్నమెంట్ సెలవులో కూడా పని చేయించుకుంటున్నారు కానీ అదనపు జీతం ఇవ్వడం లేదని ఈ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో చేసే కార్మికుల సమస్య చాలా దయనియంగా మారిందని నూతన కమిషనర్ ఈ కార్మికుల సమస్యలు తెలుసుకొని తొందరగా వారికి జీతాలు ఇవ్వాలని ఐఎన్టీయూసీ తరఫున కోరుచున్నామని బతుకన్న తెలియజేశారు. దాదాపు 20 మంది మున్సిపల్ కార్మికులు సురేష్ తో పాటు 20 మంది కార్మిక సోదరులు ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘంలో చేరారు. మాజీ డిసిసి అధ్యక్షుడు కే బాబు రావు, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షుడు బతుకన్న, ఐ ఎన్ టి యుసి సిటి అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ నవీద్ వారికి ఐఎన్టియుసి కండవాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు.



# తమది ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం

రాష్ట్ర మంత్రి టి.జి భరత్

20 ఏళ్లు తమ ప్రభుత్వం కొనసాగితే దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ

ఎమ్మిగనూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి టి.జి.

ఎమ్మిగనూరు(విజయ సారథి):పాదయాత్ర చేసి ముద్దులు పెడితే మరోసారి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వరని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని లక్ష్మీ నగర్లో ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమది మంచి ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం కంటే వంద రెట్లు మంచిగా తమ పాలన ఉందన్నారు. మంచి పనులు ఇలాగే జరగాలంటే తమ ఎన్డీఏ ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు ఇలాగే కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరి ఆశీస్సులు ఉంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. వైసీపీ నేతలకు విషప్రచారం చేయడం తప్ప ఇంకేమీ పని ఉండదన్నారు. సాక్షి పేపర్, ఛానల్‌లో ఏదో చూపిస్తూ తమపై తప్పుడు ప్రచారాలు చేస్తుంటారన్నారు. ఇంట్లో తల్లికి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. తమ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అభివృద్ధి గురించే ఆలోచిస్తారన్నారు. ఏడాది కాలంలో ఎన్నో మంచి పనులు చేశామని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఎన్నో రికార్డులు సాధించామన్నారు. ఇటీవల ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నిర్వహించిన సర్వేలో పరిశ్రమల ఏర్పాటుకు, వ్యాపారాల నిర్వహణకు అత్యంత అనుకూల వాతావరణం ఉన్న రాష్ట్రాల్లో ఏపీకి 4వ స్థానం వచ్చిందన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ఇక ఎమ్మిగనూరు అభివృద్ధికి ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఇక్కడ ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని.. దీని ద్వారా ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. అంతేకాకుండా ఓర్వకల్లులో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. దీనివల్ల ఈ ప్రాంతం యువత చదువులు పూర్తవ్వగానే ఇక్కడే ఉద్యోగాలు చేసేందుకు అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలతో మాట్లాడుతూ.. తాము చెప్పినట్లుగా అధికారంలోకి రాగానే పింఛన్ పెంచి వెంటనే ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఐదేళ్లు పెంచి ఇవ్వలేదని ఆయన ప్రజలకు వివరించారు. సెలవు రోజు ఉంటే ఒక్కరోజు ముందుగానే పింఛన్ ఇవ్వాలన్న గొప్ప ఆలోచన సీఎం చంద్రబాబు నాయుడుకు వచ్చిందన్నారు. తల్లికివందనం డబ్బులు అకౌంట్లో పడ్డాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే నోట్ చేసుకొని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు తెలిపారు.



# పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలి

జిల్లా అధికారులు ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం(విజయ సారథి):పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంపై సీపీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,316 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వారి భవితకు భరోసా కల్పించేందుకు దాతలను (మార్గదర్శకులను) గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 20 మంది మార్గదర్శకులు లాగిన్ అయి రిజిస్ట్రేషన్ అయ్యారని, వారు 813 మందిని దత్తత తీసుకున్నారన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అర్హత కలిగిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకోసం మార్గదర్శకులను గుర్తించాలన్నారు. మార్గదర్శకుల గుర్తింపు కోసం పరిశ్రమల శాఖ, డీఈవో, ఎస్ఎస్ఏ ఏపీసి, డిపిఓ, డిఎంహెచ్వో, డ్రగ్స్ ఎడి, డిటిసి, డిసిఓ, తదితర అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్నవారు, ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఈలు, డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్ షాప్ వారు, ఫర్టిలైజర్స్ షాప్స్, వెహికల్ డీలర్స్, తదితర అన్ని రకాల సంస్థలు, అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని, వారికి మార్గదర్శకులకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సోమ, మంగళవారంలోపు ఆయా శాఖల పరిధిలో స్టాక్ హోల్డర్లతో సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు, గ్రామస్థాయి అధికారులకు మార్గదర్శకుల ఎంపికకు సంబంధించి శనివారం శిక్షణ ఇవ్వాలని సూచించారు.జిల్లా అధికారులందరూ ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం కింద ఆగస్టు 15 నాటికి చేరుకోవాల్సిన గమ్యాన్ని చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఈ కార్యక్రమంపై గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని, ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఎంపిక చేసిన బంగారు కుటుంబాల వద్దకు వెళ్లి చదువు, ఇల్లు, ఇతర ఏ రకమైన సాయం కావాలి, తదితర వివరాలపై సర్వే చేపట్టాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ అశోక్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జడ్ఎం శ్రీనివాస్ యాదవ్, డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిటిసి వీర్రాజు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం

డియంహెచ్ఓ డా.ఈబీ.దేవి

అనంతపురం(విజయ సారథి):ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబీ.దేవి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం అవసరమని, దీన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు, తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని, తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని, దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం అందరం పాటించాలని, తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం, ఆస్పత్రి ప్రసవాలు, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలన్నారు. ఈ జిల్లాలో ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5,000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5,000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8,000 రూపాయలు, ఏయన్ఎంలకు,



యంఎల్హెచ్పిలకు, ఆశాలకు, ఆర్యంఎన్సిఎస్ కౌన్సిలర్స్ లకు ఒకొక్కరికి 2,500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మహ్మద్ రఫీ, ఎచ్ఈఈఓ నాగరాజు, డెమో త్యాగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, పియంఓ నాగన్న, సునీల్, లక్ష్మీనరసమ్మ, వేణు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com